

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## బాలాజీ జయంతి, బంజారాల ప్రత్యేక పూజలు

**శామీర్‌పేట, జూన్ 29, ప్రభాతవార్త**తిరుపతి అతిరం బాలాజీ జయంతిని పురస్కరించుకుని బంజారాలు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని దీక్ష చేపట్టి ఇరుముడిలతో తిరుమలకు బయలు దేరారు. ఆదివారం హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల ధర్మ ప్రచార సమితి కన్వీనర్ కె.సుధాకర్‌నాయక్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా నుంచి తిరుపతికి వెళ్లటం జరిగింది. తిరుపతి నుంచి తిరమలకు ఇరుముడిలతో బయలు దేరటం జరుగుతుందన్నారు. సోమవారం 30న తిరుపతి అతిరం బాలాజీ జయంతి నిర్వహిస్తున్నందున బోగ్ బండారం పీఠాధిపతులు, గురూజీలు, పలువురు బంజారా దీక్ష స్వాములు పాల్గొనటం జరిగిందని మేడ్చల్ జిల్లా ధర్మప్రచార సమితి కన్వీనర్ స్వామీజీ కె.సుధాకర్‌నాయక్ పేర్కొన్నారు. జై అతిరం బాలాజీ-జైశ్రీరామ్ నినాధాలతో పలువురు దీక్షను చేపట్టి ఇరుముడిలతో బయలు దేరారు. 586సంవత్సరాల చరిత్ర కలిగిన అతిరం బాలాజీ సమాధి ఉన్నట్లు తెలిపారు.బోగ్ బండారాలో అతిరం బాలాజీ జయంతి కార్యక్రమం ఘనంగా జరుగుతుందన్నారు. లోకకల్యాణం, ప్రజల శ్రేయస్సు కోసం బంజారాల సంక్షేమం కోసం దీక్షలు చేపట్టి బాలాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొనటం జరుగుతుందన్నారు.

## దేవాలయాలకు కమిటీలను నియమించండి

**ఆమనగల్లు, జూన్29, ప్రభాతవార్త:**



దేవాదాయ శాఖలోని పలు ఆలయాలకు పాలకమండళ్ళను నియమించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. మార్కెట్ కమిటి డైరెక్టర్ తాళ్ళ రవిందర్, మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యక్షుడు గుర్రం కేశవులు, కేఎన్ఆర్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్‌బాబా ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో నారాయణరెడ్డిని కలుసుకుని పాలకమండళ్ళ గురించి వివరించి వినతిపత్రం అందజేశారు. దేవాదాయ, ధర్మదాయశాఖ పరిధిలోని హనుమాన్‌దేవాలయం, శివాలయం (మల్లిఖార్జునస్వామి దేవాలయం)లు పాలకమండళ్ళ లేక అభివృద్ధికి నోచుకోలేకోపోతున్నాయన్నారు. భక్తుల విశ్వాసం మేరకు రెండు ఆలయాలకు వెంటనే పాలకవర్గాలను నియమించాలని వారు కోరారు. కార్యక్రమంలో విఠాయిపల్లి వెంకట్‌రెడ్డి, గుర్రం యోగి ఉన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలి

**-బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు లక్ష రుపాయలను విరాళం అందజేస్తున్న బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి

**చేవెళ్ల, జూన్ 29, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి సూచించారు.ఆదివారం చేవెళ్ల మండలం తంగడ్‌పల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు లక్ష రుపాయలను విరాళంగా బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశించిన ఫలితాలసాధనకుప్రతిఒక్కరుతమ వంతు భాద్యతను నెరవేర్చాలన్నారు. దళితులకే కాదు అయన చూపిన మార్గం అన్ని వార్గల ప్రజలకు మెలు జరిగుతుందన్నారు. ప్రపంప దేశాలకు స్ఫూర్తి దాతగా అయనను కోలుస్తున్నారని, ప్రతి ఒక్కరికి సమాన హక్కులను కల్పించాలరన్నారు.ప్రతి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు స్వచ్చందంగా విరాళాలను అందించేందుకు ముందుకు రావాలన్నారు. బిజెపి చేవెళ్ల మున్సిపల్‌అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి,సినియర్ నాయకులు ఇంద్రాసేనారెడ్డి ,గుడిపల్లి మదుసూదన్‌రెడ్డి,మల్గారి మచ్చేందర్‌రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి తదిరతులు పాల్గోన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్



**ధారూరు, జూన్ 29, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. యువత వాట్సాప్‌లో రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నారు. ప్రజలకు పోలీసులు ఉన్నారని వారిలో ఆత్మ ధైర్యాన్ని నెలకొల్పేందుకు నిర్వహించామని చెప్పారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ధారూర్ సీఐ రఘురాములు, ఎస్సై అనిత, పీఎస్ఐ రాఘవేందర్, ఏఎస్ఐఅంజాద్, సంజీవ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐగా మహేందర్, ఎఎస్ఐగా మహిపాల్

**ఘట్‌కేసర్, జూన్ 29, ప్రభాతవార్త:**



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఇద్దరికి పదోన్నతి లభించింది. ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న టి.మహేందర్ ఎస్ఐగా పదోన్నతి పొందగాహెడ్‌కానిస్టేబుల్‌గా చేస్తున్నటి. మహిపాల్ ఎఎస్ఐగా ప్రమోషన్ పొందారు.పదోన్నతి పొందిన ఇద్దరిని ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశురాం, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జె.శ్రీనివాస్‌లు మరొక నక్షత్రం భుజంపై తొడిగి అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు బి.ప్రభాకర్‌రెడ్డి,ఎం.సాయికుమార్, కె.శ్రీనివాస్, సిబ్బంది వారిని సన్మానించారు.

## అంబేద్కర్‌తోనే అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం

**ఘట్‌కేసర్,జూన్ 29, ప్రభాతవార్త:** అంబేద్కర్ రచించిన రాజ్యా ంగంతోనే అని న్ వర్గాలప్రజలకు సమానత్వం కల్గిందని సీపీఎం జిల్లా నాయకులు చింతల యాదయ్య అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 220వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం నాయకులు చింతల యాదయ్య విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యాదయ్య పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్‌ను నిత్యం స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. అందరికి ఓటుహక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. 60 దేశాల రాజ్యా ంగాలను అధ్యయనం చేసి అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని ధృడంగా రూపొందించారని పేర్కొన్నారు. భారతదేశభూమిని జాతీయం చేయడం ద్వారా ఆయన ఆశయం నెరవేరుతుందన్నారు. అనంతరం అందరూ భారత రాజ్యా ంగపీఠికపై ప్రమాణం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత, నాయకులు కడమంచి యాదగిరి, గణేశ , శ్రీకాంత్, శ్రీనివాస్, జగదీష్, విష్ణు, నిఖిల్, ఉపేందర్, అఖిల్, యాకేశ్, లలిత్‌ప్రసాద్‌రావు పాల్గొన్నారు

## మన్‌కీబాత్ కార్యక్రమం..యోగా, ఉపాధి పథకాలు



**ఘట్‌కేసర్, జూన్ 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు వీక్షించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 309 బూత్ పరిధిలో కౌసల్యాదేవినగర్‌లోని మున్సిపల్ యువమోర్చ ప్రధానకార్యదర్శి సురేంద్ర ఇంటి వద్ద మన్‌కీబాత్ 123 కార్యక్రమాన్ని వీక్షించారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొని ప్రధానమంత్రి తెలియజేసిన విషయాలను తిలకించారు. యోగా ప్రాధాన్యత, యువతకు అందిస్తున్న ఉపాధి పథకాలపై ఎంపీ మోడీ కార్యక్రమంలో తెలియజేశారు. బూత్ అధ్యక్షులు హర్ష, మున్సిపల్ సహకోశాధికారి గలికార్ ఫవన్‌సింగ్, జి.భానుప్రకాష్‌రెడ్డి, కొత్తకాపు జైపాల్‌రెడ్డి, కందకట్ల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బీసీ కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్

**వికారాబాద్, జూన్ 29, ప్రభాతవార్త :** జిల్లా సమగ్ర అభివృద్ధికి అంశాల వారిగా సమస్యల ు తీసుకొని జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు నివేదించాలని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కార్యాచరణ ను చేపట్టాలని వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ ఫోరం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జిల్లా అభివృద్ధి పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వి.డి.డి.ఎఫ్.అధ్యక్షులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ, మన్నె గూడ వరకు ఏర్పాటవుతున్న రీజినల్ రింగ్ రోడ్‌కు అనుసంధానం చేస్తూ వికారాబాద్ కు అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ పట్టణంలోని ప్రధాన కూడల్లు ఎన్టీఆర్ చౌరస్తా, బీజేఆర్ చౌరస్తా, ఎమ్ఎస్‌టి చౌరస్తల విస్తరణ చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని కొద్దిగా హైద్రాబాద్ వైపు జరిపి ప్రధాన చౌరస్తా ను రౌండ్ గా తీర్చిదిద్దాలని, చౌరస్తాలలో సిగ్నల్ వ్యవస్థ ను పునరుద్ధరించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు.బిసి కమీషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్‌పటేల్ మాట్లాడుతూ నిత్యం ప్రమాదాలకు కారణం అవుతున్న పోలీస్ అకాడమీ-మన్నెగూడ జాతీయ రహదారి(ఎన్ ఎచ్163) ప నులను తక్షణమే చేపట్టాలని డిమాండ్‌చేశారు. లేనిచో త్వరలో దీనిపై కార్యాచరణ ను తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వెంకటరత్నం, శ్రీశైలం లు మాట్లాడుతూ, జిల్లా ప్రజల చిరకాల కోరిక అయినా గ్రామీణ విశ్వవిద్యాలయం వికారాబాద్‌లో ఏర్పాటు చేయాలని, జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు.

వ్యాపార వర్గాల తరపున కే.విజయకుమార్ మాట్లాడుతూ, అనంతగిరి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదని, ఎవరు అధికారంలోకి వచ్చిన మాటలకే పరిమితం అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే అనంతగిరిని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు అశోక్,ఆనంద్ గౌడ్ లు మాట్లాడుతూ వె నుకబడిన వికారాబాద్ జిల్లా ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని,ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు లేని జిల్లాగా మిగిలి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప నుల ు జిల్లాలో వెంటనే చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఫోరం ప్రతినిధులు దేవదాస్, మాణిక్ రెడ్డి, మారుతి, ఫక్రుద్దీన్ లు మాట్లాడుతూ వికారాబాద్ కు పలు రైల్వే గేట్లు తీవ్ర ఇబ్బందు లకు గురిచేస్తోన్నాయని, ముఖ్యంగా అనంతగిరి, రామయ్యగూడ,గంగారం మార్గాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణం చేపట్టా లని కోరారు. పరిగి నియోజకవర్గ ప్రతినిధులు నాగేష్,రాము మాట్లాడుతూ వికారాబాద్ -కృష్ణ రైల్వే మార్గాన్ని చేపట్టాలని, జిల్లాలో యువత కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి రెడ్డి, మహేష్ లు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థలు అన్నింటినీ మంజూరైన చోటనే నడపాలని, స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధులు సుధాకర్ రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, ఉద్యోగ సంఘాల తరపున ఆకుల నంద కుమార్, మహిళా సంఘాల తరపున గీతా,దళిత సంఘాల నాయకులు పి.అనంతయ్య, అధ్యాపకులు జగన్నాధం పాల్గొని ప్రసంగించారు.

## సామాజిక భద్రత-శాంతి భద్రతలపై అవగాహన ముఖ్యం




**శామీర్‌పేట, జూన్ 29, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్‌గ్రామంలో సామాజిక భద్రత-శాంతి భద్రతలపై ప్రజలకు అవగాహణ పొందాల్సిన అవసరం ఉందని శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ సూచించారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో సామాజిక శాంతి భద్రతలపై అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల (డ్రగ్స్)నుంచి దూరంగా ఉంచటానికి తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేకశ్రద్ధచూపాల్సి న అవసరం ఉందన్నారు.

డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి భవిషత్‌ను నాశనం చేస్తుందన్నారు. ఎవరికైనా డ్రగ్స్‌పై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చే వారి పేర్లు రహస్యంగా గోప్యంగా ఉంచుతామని ఆయన సూచించారు. సైబర్ నేరగాళ్ల పట్ల కూడ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అసలు తెలియని లింకులు, ఫేక్‌కాల్స్, బ్యాంక్ డిటేయిల్స్ ఎవరికి ఇవ్వకూడదన్నారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930నెంబరుకు ఫోన్ కాల్‌చేయాలన్నారు. గ్రామంలో శాంతి భద్రతల కోసం సిసి కెమెరాల స్థాపన కూడ అవసరమని, ప్రతి వీధిలో సిసి కెమెరాలు ఉండేలా ప్రజలు ముందుకు రావాలన్నారు. పోలీస్ వ్యవస్థ మరింత ప్రజలకు చేరువకావటానికి కమ్యూనిటీ పోలీసింగ్ ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతలు మెరుగుపడుతాయన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా ఎటువంటి భయం లేకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామ మాజీ సర్పంచ సింగం అంజనేయులు, మాజీ ఎంపిటిసి నాగరాజు, నాయకులు బండి జగన్నాధం, అంజనేయులు, వీరేశం, సత్తయ్య, కె.మధు, కె.గోపు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్దిగా చేవెళ్ల మాజీ ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి?

**.చేవెళ్ల, జూన్ 29, ప్రభాతవార్త**తెలంగాణలో త్వరలో జరుగబోయో ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్ధిగా చేవెళ్ల మాజీ ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి పోటీ చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్ధిగా చేవెళ్ల మాజీ ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి పెరును దాదాపు కాంగ్రెస్ అదిష్టానం ఖరారు చేసినట్లు తెలిసింది. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో చేవెళ్ల మాజీ ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి చేవెళ్ల పార్లమెంట్ స్దానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్దిగా పోటీ చేసి ఓడిపోయిన సంగతి తెలిసిందే.చేవెళ్ల మాజీ ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డిని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయించేందుకు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాష్ట్ర ప్రజలందరి దృష్టి ఉండటంతో ప్రస్తుతం ప్రాదాన్యతను సంతరించుకుంది.బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నిక ప్రధాన పార్టీల మధ్య ప్రతిష్టాత్మకంగా మారనుంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైన తమ అభ్యర్దిని గెలిపుకు కాంగ్రెస్ పార్టీ తమ వ్యూహాలను సిద్దం చేస్తున్నట్లు తెలిసింది. ఎంఐఎం పాత్ర,అభ్యర్ది ఎంపిక సామాజిక సమీకణాలు అన్నింటిని బేరిజువెస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్దిగా చేవెళ్ల మాజీ ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డిని రంగంలోకి దింపేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గల్లీలోను డిల్లీలోను మంతనాలు జరిపినట్లు తెలిసింది. గత సంవత్సరం కంటోన్మెంట్ స్దానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ సిట్టింగ్ స్దానం కాని కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది గెలిచారు. అలాగే త్వరలో జరుగబోయో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడ బిఆర్ఎస్ సిట్టింగ్ స్దానంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాదించడం జరుగుతుందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి.జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్దిగా చేవెళ్ల మాజీ ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి పెరు దాదాపుగా ఖరారైనందని కాని అధికారికంగా ఇంకా ప్రకటించలేదని కాంగ్రెస్ నాయకులు గుసగుసలాడుతున్నారు

## గోప్యానాయక్ సేవలు చిరస్మరణీయం

## మాజీ మంత్రి హరీష్ రావు

**కొత్తూరు, ప్రభాతవార్త, జూన్29 :** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ తండ్రి ముడావత్ గోప్య నాయక్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేయడానికి ఆదివారం సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్‌లు తిమ్మాపూర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని తిమ్మాపూర్ ముఖ్య కూడలి వద్ద ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణలు వారిని కలుసుకున్నారు. అనంతరం రాంబల్ నాయక్ నివాసానికి చేరుకుని రాంబల్ నాయక్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ గోప్య నాయక్ ఒక నిస్వార్థ ప్రజా సేవకుడని, ఆయన త్యాగాలు, ఆచరణ విలువలు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, కొండారెడ్డిపల్లి శేఖర్ పంతులు, పీఏసీఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ సర్పంచులు తాండ విష్ణువర్ధన్ రెడ్డి, బాల్‌రాజ్, మహదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి, గూడూరు సత్తయ్య, యారం శేఖర్ రెడ్డి, అజయ్, జంగిల్ కుమార్, నాయకులు శివచారి, పద్మారావు, దినేష్ సాగర్, సుధీర్, గుట్ట రాజు, శ్రీశైలం, పెంజర్ల జైపాల్, అనిల్, సురేష్, గణేష్, నవాజ్ తదితరులు ఉన్నారు.



# కెసిఆర్ ఫ్యామిలి జోలికొస్తే ఖబర్దార్..

**-ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి**

**చేవెళ్ల, జూన్29, ప్రభాతవార్త:**తెలంగాణలో దోచుకుతిన్న అంద్రాపాలకులను గతంలో తరిమికోట్టామని, ప్రస్తుతం తెలంగాణ అత్మ గౌరవాన్ని బెబ్బతిసే విధంగా విషపు రాతలు రాస్తున్న అంద్రా మిడియాను తరిమికోట్టాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి అన్నారు.

ఆదివారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అంధ్రామిడియా బ్లేమ్ గేమ్ చేస్తుందని జర్నలిజం ముసుగులో బ్రోకరిజం చేస్తే సహించేదిలేదన్నారు.అంద్రా పత్రికలు, టీవిలు బిఆర్ఎస్ అధినేత, మాజీ ఎంసి కెసిఆర్ ఫ్యామిలీని టార్గెట్ చేస్తే మాత్రం సహించేదిలేదన్నారు.తెలంగాణ విధ్వంసానికి సిఎం రెవంత్‌రెడ్డి, ఎంపి సిఎం చంద్రబాబునాయుడులే కారణమన్నారు. రాజకీయంగా ఎదుర్కోనే దమ్ములేకనే కెటిఆర్‌పైన దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కెటిఆర్ ప్రతిష్టను దెబ్బతిసేలా అంద్రామిడియా అబద్దాలను ప్రచారం చేస్తున్నాయన్నారు.బిఆర్ఎస్ నాయకులు ఉద్యమం చేసి తెలంగాణను సాదించుకున్నామని, అలాగే ఆంద్రామిడియాను తరిమి కోట్టేవరకు మళ్లీ ఉద్యమం చేస్తామన్నారు. కెసిఆర్ ఫ్యామిలి జోలికి వస్తే మాత్రం తమ తడఖా చూపిస్తామంటూ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.

## శ్రీవారి పవిత్రోత్సవాలు విజయవంతం చేయాలి



**కొడంగల్ జూన్ 29ప్రభాతవార్త**

పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్స వాలను విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్,వెంకటరత్నం,ఆలయ ఈఓ రాజేందర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని శ్రీవారి ఆలయంలో శ్రీవారి పవిత్రోత్స వాల పోస్టర్‌ను పట్టణ ప్రముఖులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 19 నుంచి 22వ తేది వరకు శ్రీవారి ఆలయ సన్నిదిలోని శ్రీ వరహస్వామి ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.పవిత్రోత్స వాల్లో భాగంగా జులై 19న ఆచార్య వరణము,సేనాధిపతి ఉత్స వం, మృత్స ంగ్రహణం,అంకురార్పణం,20న ఉత్స వ మూర్తుల శతకళ తిరుమంజనం,అగ్ని ప్రతిష్ట,విశేష హోమములు, పవిత్ర ప్రతిష్ట, కుంభావాహన,విశేష హోమములు,21న విశేష ఉక్త హోమములు,పవిత్ర సమర్పణ,విశేష హోమములు,22న విశేష హోమములు, పవిత్రోత్స వము,అష్టోత్తరశత అష్టదళ పద్మారాధన, పవితోత్స వ మహాపూర్ణహుతి,కుంభబింబ ప్రదక్షణము, ప్రోక్షణ, అక్షతారోపణము, అర్చక బహుమామూతో శ్రీవారి పవిత్రోస్తవాలు ముగుస్తాయని పేర్కొన్నారు.పవిత్రోత్స మున సంకల్పము చేయించే భక్తులు రూ.1500 చెల్లించి ఒకరోజు ఉత్స వములో పాల్గొనవచ్చన్నారు.చివరి రోజు అట్టి దంపతులకు స్వామివారి వస్త్రం,రవిక,పవిత్రమాల,లడ్డూ,వడ ప్రసాదం అందించడం జరుగుతుంద న్నారు. పట్టణ ప్రముఖులు డాక్టర్ రవీందర్‌యాదవ్,కొట్రికె శ్రీనివాస్‌గుప్త, మధు సుదన్‌యాదవ్, రామకృష్ణారెడ్డి,మురారి వశిష్ట,శ్రీనివాస్‌గౌడ్, గోపాల్,పప్పు ధాగ,రాకేష్, క్రిష్ణయాదవ్,అర్గె ఓంప్రకాష్, ఆనంద్,శ్రీనివాస్,తిరుమలేష్ పాల్గొన్నారు.

## వాస్తవాలు ప్రసారం చేస్తే రౌడీల్లా వ్యవహరిస్తారా

**తలకొండపల్లి, జూన్29, ప్రభాతవార్త,**ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరాజ్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు బోల్లయాదగిరి ముదిరాజ్ అన్నారు. మీడియాపై రాష్ట్రంలో దేశంలో ఎక్కడ చూసినా ఈ మధ్యకాలంలో ధాడులు పెరిగిపోతున్నాయని అలాంటి వారిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నిజాలను నిర్భయంగా రాసే పత్రికలు, ఛానల్ ల మీద దాడులు చేయడం అత్యంత నీచమైన సంస్కృతి అని తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నాయకుల బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో తట్టుకోలేక తమ ఆగ్రహాన్ని జర్నలిజంపై చూపిస్తున్నారనీ ఇలాంటి దాడులు, మీడియాపై అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదన్నారు. గతంలో కూడా పలుమార్లు ఇలాంటి దాడులకు ఎన్నోసార్లు తెగబడ్డారని, పత్రికా సంస్థలు చేసిన పోరాటాన్ని ఎవరు మరువలేరనీ ప్రపంచానికి నాలుగవ స్తంభంగా ఉన్న మీడియా వ్యవస్థను ఇలా శాసించడం దుర్మార్గం. మన చుట్టూ ఉన్న సమాజంలో ఏం జరుగుతుంది, రాజకీయ నాయకులు ఏం చేస్తే ప్రజలు సంతోషిస్తారు.. అనే విషయాలను ప్రతిరోజు పనిగట్టుకొని మనకు చెప్పేవే మీడియా అలాంటి మీడియా సంస్థల మీద, వార్తలు రాసే సంస్థల మీద పగబట్టినట్లుగా వ్యవహరించడం దారుణమైన సంఘటన. దీనిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిందే. ఎన్నికలు వచ్చినప్పుడు మీడియాను నెత్తిన పెట్టుకొని తమ పనులు చేయించుకునే బీఆర్ఎస్ నాయకులు నిజాలు చెబితే ఓర్వ లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి నాయకులను కాంగ్రెస్ పార్టీ వదిలే ప్రసక్తే లేదు. ఇలాంటి నాయకులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి..

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జూన్ 29, ప్రభాతవార్త:**

తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామానికి చెందిన ఒంకూరి నరసింహా అనే వృద్ధుడు ఆదివారం మృతిచెందారు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన అతను మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జరి మహేష్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకిరి ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు, మహేష్ 3 వేల రూపాయలు చొప్పున మొత్తం 6000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు మాజీ సర్పంచ్ రఘుపతి నాయకులు జంగయ్య శ్రీశైలం ఆశన్న కృష్ణయ్య తదితరులున్నారు.

## మహాన్యూస్ కార్యాలయంపై దాడి చేయటం దుర్మార్గం

**టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**

**ముషీరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** మహాన్యూస్ కార్యాలయంపై బీఆర్ఎస్ దుండగులు దాడి చేయటం దుర్మార్గమైన చర్య అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. ఆదివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ మీడియా ఛానెల్ అయిన మహాన్యూస్‌పై దాడిచేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు చోటు లేదని, మీడియాను ఈ విధంగా దాడులతో, బెదిరింపులతో లొంగ తీసుకోవాలని ప్రయత్నించటం మంచిది కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ఇటువంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని కోరారు. బీఆర్ఎస్ దుండగులు చేసిన దాడిని చంద్రబాబు నాయుడు సైతం ఖండించారని, అయినప్పటికీ చంద్రబాబు నాయుడు సమర్థిస్తున్నారంటూ అసత్య ప్రచారాలు చేస్తున్న జగదీష్‌రెడ్డికి మతి భ్రమించినట్లుందని అన్నారు. బీఆర్ఎస్ అంటే బజారు రౌడీల సంఘంగా తయారుచేశారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు నెల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు దుస్తులు, ఔషధాలు పంపిణీ



నిరాశ్రయులకు బట్టలు అందిస్తున్న స్కైఫౌండేషన్ అధ్యక్షులు వై.సంజీవకుమార్

**ముషీరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** నిరాశ్రయులకు, సంచార జాతుల వారికి స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు, స్వెట్టర్లు, ఔషధాలు పంపిణీ చేశారు. ఆదివారం స్కైఫౌండేషన్ అధ్యక్షులు వై.సంజీవకుమార్ తమ సంస్థ సభ్యులతో కలిసి, నగరంలోని పలు ప్రాంతాలలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లపై నివసిస్తూ జీవనం సాగిస్తున్న నిరాశ్రయులకు బట్టలు, ఆహార పొట్లాలతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఔషధాలను అందచేశారు. ఈ సందర్భంగా సంజీవకుమార్ మాట్లాడుతూ రోడ్లపై జీవిస్తున్న అనాధలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, వర్షాలకు, చలికి వారు తీవ్ర ఇబ్బందులకు గురవటమే కాకుండా అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కైఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఓ.పావని, సభ్యులు రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు అధ్యాత్మిక కేంద్రాలు : ఎమ్మెల్యే తలసాని



2వ వార్డు రసూల్‌పురా నల్లపోచమ్మ ఆలయ ముఖ ద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, జూన్ 29 ప్రభాతవార్త:** దేవాలయాలను ఆధ్యాత్మికత దేవాలయాలుగా భావించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ రసూల్‌పురాలోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన కుంభాభిషేకం పూజలు, ఆలయ ముఖ ద్వారం తలసాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రఘురామ్, శ్యామ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు కుమార్ ముదిరాజ్, దేవులపల్లి శ్రీను, మహేశ్, దేవరాజ్ పాల్గొన్నారు.

**తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పేందుకు బోనాలు . .**

తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పేందుకు బోనాల ఉత్సవాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మోండా డివిజన్ ఆదయ్య నగర్‌లోని 18 టెంపుల్స్‌లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అమ్మవారి శాఖలో తలసాని పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు ఏకాంబరం, సాయి, శేఖర్, భాస్కర్, మహేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 29, ప్రభాతవార్త**

కెపిహెచ్బి కాలనీ సెవెంత్ పేస్( కైతలాపూర్ )వద్ద వేంచేసియున్న రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం ఆదివారం కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కళ్యాణాన్ని తిలకించారు. ఇక్కడే వేంచేసియున్న పెద్దమ్మ తల్లి బోనాలు సైతం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్



3కే రన్‌లో పాల్గొన్న నాయకులు

**నిజాంపేట్, జూన్ 29, ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రీచ్ హాస్పటల్ నిర్వహిస్తున్న 3కే రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లో అన్న అవగాహన కల్పిస్తూ వందలాది మందిని ఒక చోట చేరి, ఎంతో ఉత్సాహంతో కలిసి నడుస్తూ అందరికి ఒక నూతనోత్తేజాన్ని కల్పిఇస్తున్నారు అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీచ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామకృష్ణ రెడ్డి, డాక్టర్లు చంద్రకిరణ్, సృజన రెడ్డి, అక్షయ్, నవనీత, తిరుపతి, స్థానికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

**అడ్డగుట్ట, జూన్ 29 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, ఆర్థికంగా నిలదొక్కుకున్న నేతలు ముందుకు రావాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మోండాడివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఆధ్వర్యంలో లోహియ నగర్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవి కెమరాలు పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, లంచ్ బాక్స్‌ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నేరాలను అదుపు చేసేందుకు, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు, దోషులను పట్టుకునేందుకు సీసీకెమరాలు ఏర్పాటు చేయడంతో పాటు అదే విధంగా పేద విద్యార్థులకు ఉచితంగా నోటు బుస్తకాలు, లంచ్ బాక్స్‌లను పంపిణీ చేసిన సంతోష్ యాదవ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఆర్.డి.నాగేశ్ యాదవ్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

**కంటోన్మెంట్ ప్రాంతాల అభివృద్ధికి సమిష్టిగా కృషి : ఎమ్మెల్యే**

కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి రాజకీయపార్టీలకు అతీతంగా సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం 6వ వార్డులోని ఎస్‌బి కాలనీ, చంద్ లాల్ బౌలి, కుమ్మరిగుట్ట ప్రాంతాల్లో రూ. 50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న భూగర్భ డ్రైనేజీ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్‌తో కలిసి పనులు ప్రారంభించారు. కంటోన్మెంట్ అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవరెడ్డి, నాయకులు బి.ఎన్.శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్ రెడ్డిలతో పాటు, కాంగ్రెస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



లోహియ నగర్‌లో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, లంచ్ బాక్స్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కాంగ్రెస్ నేత సంతోష్ యాదవ్

## బాధ్యతలు స్వీకరించిన కోర్ కమిటీ సభ్యులు



పదవీ బాధ్యతలు చేపట్టిన కోర్ కమిటీ సభ్యులు

**నిజాంపేట్, జూన్ 29, ప్రభాతవార్త**

గత బీసీ కోర్ కమిటీ సమావేశంలో 12, 14 డివిజలకు సంబంధించి కొంత మంది బీసీ సభ్యులు నాయకత్వ బాధ్యతలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ అనివార్యకారణాలవల్ల రాలేక పోయినందున, కోర్ కమిటీ నిర్ణయించిన అవే బాధ్యతలకు ఆదివారం రోజు తీసుకోవటం జరిగిందని బీసీ కోర్ కమిటీ ఎన్ఎంసి అధ్యక్షులు గంగాధర్ తెలిపారు. ఈ సంధర్బంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ పదవిలో విజయవంతంగా ముందుకు సాగాలని కోర్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, దుర్గ ప్రసాద్, నర్సింహా యాదవ్ నూతన సభ్యులకు సూచించారు. అదేవిదంగా కోర్ కమిటి అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ బీసీ ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని సమావేశానికి హాజరైన సభ్యులందిరికి వివరించారు. 14వ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా సైనవరపు గురుమూర్తి, ఉపాధ్యక్షులుగా బొండాడ అప్పారావు, సంయుక్త కార్యదర్శులు గాకడకట్ల రాంబాబు, భోగరాజు మల్లేష్, కమిటీ సభ్యులుగా ఇల్లూరి శ్రీనివాస రావు, టేకు ప్రసాద్, జామి కృష్ణ, యండమూరి సూరిబాబులను నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా 12వ డివిజన్ నుండి కమిటీ సభ్యులుగా గోపాల్, విట్టల్, దుర్గయ్య, బాలు, ఆనంద్, శంకర్, నివర్తి, రాంబాబు గౌడ్‌లకు నియామక పత్రాలను అందజేసినట్లు గంగాధర్ వివరించారు. కార్యక్రమంలో అందుబాటులో ఉన్న కోర్ కమిటీ సభ్యులతో పాటు, మహిళా నాయకులూ వివిధ డివిజన్ల సభ్యులు హాజరయ్యారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులను అందజేస్తున్న దృశ్యం

**జీడిమెట్ల, జూన్ 29, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీశ్రీ చిత్తరమ్మ దేవస్థానం ఆవరణలో కొండడి యాదవ రావుకు రూ. 60,000, కదలి సత్యనారాయణ కు రూ. 37,500, భల్లం ఉషారాణి కి రూ.35,000, బి.విజయరామ రాజు కు రూ. 32,500, బి.విట్టల్ కు 60,000లకు చెక్కులు పంపిణి చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంది అన్నారు. సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు వరంగా మారిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ సంక్షేమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్మాన్‌ఘడ్‌లో జగన్నాథ రథయాత్ర

**సైదాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ ఆస్మాన్‌ఘడ్‌లోని గౌతమ్ మోడల్ స్కూల్ నుండి సి కాలనీలోని విఘ్నేశ్వర కమ్యూనిటీహాల్ వరకు ఆదివారం సాయంత్రం జగన్నాథ రథయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి రథయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల హరిగౌడ్, నిర్వాహకులు లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ సిపిఐఎం జోన్ జనరల్ బాడీ సమావేశం



సమావేశంలో పాల్గొన్న నేతలు

**అడ్డగుట్ట, జూన్ 29 ప్రభాతవార్త:**

సికింద్రాబాద్ జోన్ జనరల్ బాడీ సమావేశంలో నూతన కన్వీనర్‌గా ఆర్ మల్లేష్ ఎన్నికయ్యారు. హైదరాబాద్ సిపిఎం నగర కార్యదర్శి ఎం వెంకటేష్ గారు కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాస్ గారు హాజరై వారు నూతన కమిటీని ప్రకటించారు. నూతన కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా ఎం అజయ్ బాబు, ఏం గోపాల్, మధు ఎల్లయ్య, శారద, అంజమ్మ, ప్రభాకర్ సభ్యులుగా నియమించారు. ఈ సమావేశానికి సీనియర్ నాయకులు నర్సయ్య, పార్టీ సభ్యులు వెంకటేష్, లలిత, వసంత, సరోజ, దీపా, లక్ష్మీ, రామచందర్, పాషా, పోచయ్య, భాగ్య, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## ఒకే దేశం ఒకే ఎన్నికతో అభివృద్ధి వేగవంతం

**-బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ**



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ

**సైదాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం వల్ల ప్రభుత్వ యంత్రాంగం, పాలకులు పూర్తి స్థాయిలో అభివృద్ధి మీద దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. సైదాబాద్ డివిజన్ ఎస్‌బిహెచ్ ఎ కాలనీలో జరిగిన 'ఒకే దేశం..ఒకే ఎన్నిక' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాణి రుద్రమ మాట్లాడుతూ తరచుగా ఎన్నికలు జరగడం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న విప్లవాత్మకమైన సంస్కరణల్లో ఒకే దేశం ఒకే ఎన్నిక కూడా ఒక భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్

**సైదాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను సేవాదళ్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అన్నారు. ప్రతి నెల చివరి ఆదివారం జాతీయ పతాకాన్ని ఎగురవేసే ఆనవాయితీని కొనసాగిస్తున్న సేవాదళ్ ఈ ఆదివారం ఎల్‌బినగర్‌లో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సురేందర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమాకాంత్, ఎల్‌బినగర్ అధ్యక్షుడు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి పై ఓవర్‌కి పిజెఆర్ పేరు పెట్టడం హర్షణీయం : బండి రమేష్



పిజెఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బండి రమేష్

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 29, ప్రభాతవార్త**

సీఎల్పీ నాయకుడు మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి సేవలను స్మరిస్తూ గచ్చిబౌలి ఫ్లైఓవర్ అవుటర్ రింగ్ రోడ్‌కి పిజెఆర్ పేరు పెట్టినందుకు ఆదివారం బాలానగర్‌లోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పిజెఆర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక నాయకుడిగా పిజెఆర్ పేద ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్న పీజేఆర్ సదా చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అభిమానులు, మహిళ నాయకురాలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పనులపై దృష్టిపెట్టక పోతే కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తాం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్‌లు

**బేగంబజార్, జూన్ 29ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను తాము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నామని గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసన సభ్యులు టి.రాజాసింగ్, కార్పొరేటర్‌గొంటి శంకర్‌యాదవ్ లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని పలు ఆలయాల వద్ద అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. ఆలయాల వద్ద చేపట్టే పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరంగా చర్యలు తీసుకునే విధంగా కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గొల్కొండ జిల్లా బిజెపి మాజీఅధ్యక్షులు వి.పాండుయాదవ్, వి.గణేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇంకొక్కరి జీవితంలో వెలుగులు నింపాలి

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 29, ప్రభాతవార్త**

పేద ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాల సేవలు సద్వినియోగం చేసుకోవాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. బాలాజీనగర్ డివిజన్ వివేక్ నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ ఎస్ఈఏ యూత్ వింగ్ యువ ధ్వని, శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ హైదరాబాద్ బుధపూర్ణిమ, క్లోవ్ డెంటల్ హాస్పిటల్, యువాన్ హెల్త్ లాబ్స్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని, రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆపద సమయంలో రక్తం ఎంతో అవసరం అవుతుందని అన్నారు. అందుకు ప్రతిఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈఏ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమిత్, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, ఏపీ ప్రసన్న, యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, యువ ధ్వని కన్వీనర్ పవన్ తివారి, కో కన్వీనర్ యామిని కాళీమాత, సమన్వయకర్త శ్రవణ్ కశ్యప్ శ్రీవాస్తవ, ఎంఎస్ఎన్ మూర్తి, లక్ష్మి మోహన్, రాఘవ, శ్రీధర్ వట్టికోట, శశి పీసపాటి, పవన్, ఫణికుమార్, చందు కాళీమాత, శశి హరి, పవన్, జేస్వంత్, వరుణ్, బాలసుబ్రమణ్యం, తదితలులు పాల్గొన్నారు.



దాతలను అభినందిస్తున్న డా. సత్యం శ్రీరంగం

## ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**పేట్ బషీరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త**

ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ బృందావన్ కాలనీలో 91 లక్షలతో అభివృద్ధిచేసిన పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివారు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, నూతన కాలనీలలో మౌలిక వసతులకు గత పదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పరిచామని అన్నారు. అభివృద్ధిలో భాగంగా బృందావన్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా మంజీరా నీటి సదుపాయం, వీధి దీపాలతో పాటు పార్కు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి కుత్బుల్లాపూర్ ప్రజలు 2023లో జరిగిన ఎన్నికల్లో 85576 ఓట్ల భారీ మెజార్టీతో అఖండ విజయాన్ని అందించారని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధమేనని అన్నారు. కాలనీ వాసులంతా ఐకమత్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, బృందావన్ కాలనీ అభివృద్ధి నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తారా చంద్రా రెడ్డి, బృందావన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవి గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమణ కుమార్ రాజు, కోశాధికారి జోగారావు, సంయుక్త కార్యదర్శి నవీన్, కార్యనిర్వాహక కార్యదర్శి వంశీ, సలహాదారులు రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రమేష్, శ్రీనివాస్, విశ్వనాథం, జిలాని, రిత్విక్ రాజశేఖర్, కేఎస్ఆర్ సురేంద్ర, రాజేష్, సత్తి కోడా, హరికృష్ణ, ఫెరోజ్, రవీందర్ రెడ్డి, మహేష్, శ్రీకాంత్, కార్తీక్, మురళీ, సుబ్బయ్య, సతీష్, ప్రవీణ్, వినీష్, చంద్ర, రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, తోకల నగేష్, మాధవ్ రెడ్డి, నదీమ్ రాయ్, యేసు, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి పాల్గొన్నారు.



పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

## ఆటో డ్రైవర్లకు మాత్రమే పర్మిట్లు ఇవ్వాలి



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బోకే అందిస్తున్న కెకెసి, ఆటో నాయకులు

**సైఫాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లందరికి ఆటో పర్మిట్లు ఇవ్వాలని అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి), ఆటో యూనియన్ నాయకులు ఆదివారం నాడిక్కడ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కెకెసి నాయకులు కౌషల్ సమీర్, పింగలి సంపత్‌రెడ్డి, రుద్రక్ష మల్లేష్ తదితరులు మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫోర్ వీలర్ లైసెన్స్ కలిగిన ఆటో పర్మిట్‌కు అవకాశం ఇవ్వరాదని, నగరంలో చాలా మంది ఫోర్ వీలర్ లైసెన్స్ కలిగి ఉన్నారని, దీంతో పూర్తిస్థాయిలో పర్మిట్లు ఫైనాన్సర్ల చేతిలోకి వెళ్ళె అవకాశం ఉందన్నారు. ఆటో పర్మిట్లపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం త్రీవిలర్స్ లైసెన్స్ కలిగిన వారికే పర్మిట్లు ఇచ్చిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రజా ప్రభుత్వం కూడా ఆదే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. అలాగే ఇతర డిమాండ్లను అమలు చేయాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో సామెల్, రామ్, ఫారుక్, సత్యనారాయణ, శరత్, నజీర్, ఉమర్, అజీమ్ తదితరులు ఉన్నారు.

**అడ్డగుట్టలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలి**

**అడ్డగుట్ట, జూన్ 29 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ అడ్డగుట్టలో ఎమ్మార్పీఎస్‌ను మరింత పటిష్టం చేసేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా పనిచేయాలని సికింద్రాబాద్ ఇన్‌ఛార్జి వేణుగోపాల్ మాదిగ, ఎన్.విజయరావ్ మాదిగ, ఇ.వెంకటే స్వామి మాదిగలు పిలుపునిచ్చారు. ఆదివారం అడ్డగుట్ట ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. నూతన అధ్యక్షులుగా మెడ బాబు మాదిగ, ఉపాధ్యక్షులుగా ఎం.దశరత్ మాదిగ, అధికార ప్రతినిధిగా పి.నర్సింగ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్ మాదిగలను నియమించినట్లు వారు తెలిపారు.

**ఏఐ యుగంలో యువతకి చక్కటి ఉద్యోగ అవకాశాలు**

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:** ఏఐ యుగంలో యువతకి చక్కటి ఉద్యోగ అవకాశాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పరిశ్రమలు, విద్యా సంస్థలు కలిసి పనిచేస్తున్న విధానం ఎంతో గొప్పగా ఉందని ప్రముఖ సంఘసేవకుడు, నెక్స్ట్ వేవ్ ఎన్ఐఏటి సహవ్యవస్థాపకుడు రాహుల్ అత్తులూరి వివరించారు. టెక్ విద్యా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న తనకు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ లో ప్రసంగించే అరుదైన గౌరవం లభించడం గర్వంగా ఉందన్నారు. అధునాతన టెక్నాలిజీలతో వేగంగా మారిపోతున్న జాబ్ మార్కెట్‌లో, ముఖ్యంగా ఏజెంటిక్ ఏఐ వల్ల ఎంట్రీలెవల్ ఉద్యోగాలపై పడుతున్న ప్రభావం గురించి, యువతకు కొత్త అవకాశాలు ఎలా సృష్టించాలనే విషయంపై ఆయన ప్రసంగించారు. తెలంగాణలోని రామగుండానికి చెందిన తాను దేశ విద్యా రంగాన్ని టెక్నాలజీతో మెరుగుపరుస్తున్న ప్రముఖ నాయకులలో ఒకరిగా ఎదగడం జరిగిందని, ఎంతో మంది తెలుగు రాష్ట్రాల యువతకు ప్రేరణగా నిలవడం జరిగిందన్నారు. చైనా లోని టియాన్జిన్ లో ఆన్యువల్ మీటింగ్ ఆఫ్ ది న్యూచాంపియన్స్‌కి రాహుల్ ని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఆహ్వానించింది. ఈ సందర్భంగా ప్రసంగించారు. దేశ జనాభాలో 60 శాతం మంది యువతేనని, ఇది రెండు వైపులా పదును ఉన్న ఖడ్గం లాంటిదని, వీరి ప్రతిభను చక్కటి మార్గంలో మలిచితే, ఇది ఒక పెద్ద వరం. లేదా అవకాశాన్ని వదిలేసినట్లైతే ఒక పెద్ద భారంగా మారుతుంది," అని రాహుల్ పేర్కొన్నారు. విద్యలో ఏఐ పాత్ర గురించి మాట్లాడుతూ, "విద్యార్థులు ఏఐని ఏఐ సహాయంతోనే నేర్చుకోవాలి. కంపెనీలు తమకు కావలసిన నైపుణ్యాలను స్పష్టంగా వెల్లడించాలి. ఇలా చెయ్యడంతో విద్యార్థులు రాబోయే ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా తయారవుతారు" అని అన్నారు.

## మిద్దె మైసమ్మతల్లి బోనాల కార్యక్రమంలో శంభీపూర్ క్రిష్ణ



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**దుండిగల్, జూన్ 29, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్‌లో కుమ్మరి సంఘం వారు ఆదివారం శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మతల్లి బోనాల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయను మాట్లాడుతూ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ కోల్తుర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు హనుమంత్ రెడ్డి, ముత్యం రెడ్డి, పిట్ల కృష్ణ, మధుసూదన్, ఆకుల మధు, వీరేష్, రాజు, రమేష్, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీశైలం, రాజు, రవి, కృష్ణ, మరియు కుమ్మరి సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : మురళీ ముదిరాజ్

**కంటోన్మెంట్, జూన్ 29 ప్రభాతవార్త:** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని కంటోన్మెంట్ లాల్ బజార్ శ్రీ మహంకాళి దేవాలయం అధ్యక్షులు మురళీ ముదిరాజ్ తెలిపారు. టైగర్ అసోసియేషన్ ప్రతినిధులు అనుభవ్ శర్మ, గణేష్ యాదవ్ బృందం ఆధ్వర్యంలో అదివారం లాల్ బజార్ చౌరస్తాలోని ఆలయంలో నిర్వహించిన 108 కళశాల అభిషేకం, అలంకరణ వంటి పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు నాగినేని సరితలతో పాటు భక్తులు పాల్గొన్నారు.

**భారతీయ నాట్యవిన్యాసాలతో జాతీయ నృత్యోత్సవం**



కళాకారులతో ప్రసాద్, అంజనాచౌదరి, ముఖర్జీ, రమ్యానాయుడు తదితర అతిథులు

**రవీంద్రభారతి, జూన్ 29 ప్రభాతవార్త :** భారతీయ శాస్త్రీయ నృత్యాలు కూచిపూడి, భరతనాట్యం, కథక్, కథాకళి, ఒడిస్సీలతోపాటు అరుదైన బోర్తాల్, ధ్యుధిని కూడా జాతీయ నృత్యోత్సవంలో స్థానం పొందడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాంస్కృతిక సేవాసంస్థ సృజన ఆధ్వర్యంలో కోల్ ఇండియా సహకారంతో రెండు రోజులపాటు జాతీయ నృత్యోత్సవాలు నేత్రపర్వంగా జరిగాయి. ఇందులో ప్రత్యేకించి 12 నృత్యప్రక్రియలు అత్యంత అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభాకార్యక్రమంలో కోల్ ఇండియా ప్రతినిధి పి.ఎం. ప్రసాద్ మాట్లాడుతూఏ జాతి సమైక్యతకు కళలు, సాహిత్యం దోహదపడతాయన్నారు. సృజన నిర్వాహకురాలు అంజనాచౌదరి జాతీయ నృత్య ఉత్సవాలు ప్రతీయేటా తమ సంస్థ నిర్వహిస్తుందని, ఇందుకు సహకరించిన కోల్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలబికామిత్ర, మౌహ ముఖర్జీ, రమ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు. చివరిగా జాతీయ నృత్యోత్సవంలో ప్రదర్శినలిచ్చిన కళాకారులను ఘనంగా సత్కరించారు.

